సోమవారం, సెప్టెంబర్ 07, 2026
తెలంగాణ
సంపుటి :16 (Vallume :16) | సంచిక : 95 (Issue :95) | పేజీలు : 04 (Pages 4) | వెల : రూ. 2.00/- (Rs : 2.00/-)
Published from : Kurnool | Vijayawada | Hyderabad

PRGI No. APTEL/2010/31893

# కొత్తస్వరం

KOTHASWARAM
తెలుగు దినపత్రిక
www.kothaswaram.com

కొత్తస్వరం దినపత్రిక
తెలుగు దినపత్రికకు
విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి ఉత్సాహవంతులైన విలేకరులు కావలెను.
సంప్రదించండి:
ఆంధ్ర ప్రదేశ్: 9492813364
తెలంగాణ: 9848095151

## ఢిల్లీలో ఐదంతస్తుల భవనం కుప్పకూలి ముగ్గురి మృతి

సత్య నికేతన్‌లో ఘోర ప్రమాదం

శిథిలాల నుంచి ఆరుగురిని సురక్షితంగా వెలికితీసిన సహాయక బృందాలు

మరమ్మతు పనుల సమయంలో కూలిన పాత భవనం



ప్రభుత్వ నిర్లక్ష్యంపై విపక్షాల ఆగ్రహం

ఉన్నతస్థాయి విచారణకు కాంగ్రెస్, ఆప్ డిమాండ్

2

## హైదరాబాద్‌లో అహింసా స్థూపం

మియాపూర్‌లో అహింసా స్థూపం ఆవిష్కరించిన కిషన్‌రెడ్డి

అహింస బలహీనత కాదు.. గొప్ప బలం: కేంద్రమంత్రి

స్థూపం ఏర్పాటులో చొరవ తీసుకున్న జైన మహిళలకు అభినందనలు

వికసిత్ భారత్ లక్ష్య సాధనకు ఐక్యత అవసరం

సాంకేతికతతో పాటు సాంస్కృతిక విలువలను కాపాడుకోవాలని యువతకు సూచన




2

## 2040 వరకు తెలంగాణలో కాంగ్రెస్‌దే అధికారం: మహేశ్ గౌడ్

నీళ్లు, నిధులు, నియామకాల కోసమే కాంగ్రెస్ పోరాటం

కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమన్న టీపీసీసీ అధ్యక్షుడు



కేటీఆర్ సోషల్ మీడియాకే పరిమితమయ్యారని విమర్శ

కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడాలని హితవు

2040 వరకు కాంగ్రెస్‌దే అధికారం.. బీఆర్ఎస్ మొక్క వాడిపోయిందని వ్యాఖ్య

3

# అసెంబ్లీ తర్వాత కేసీఆర్ ప్రజా ఉద్యమం

కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా భారీ ఉద్యమం

కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టులపై నిర్లక్ష్యమే కారణమన్న హరీశ్‌రావు

సీఎం రేవంత్ భాష వల్లే కేసీఆర్ సభకు రావట్లేదన్న వెల్లడి

అసెంబ్లీ లోపల, బయట సర్కారును నిలదీయాలని బీఆర్ఎస్ నిర్ణయం

ముందు రేవంత్ రాజీనామా చేయాలని హరీశ్‌రావు డిమాండ్



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటానికి బీఆర్ఎస్ సిద్ధమైంది. అసెంబ్లీ సమావేశాల అనంతరం కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులపై భారీ ప్రజా ఉద్యమానికి కార్యాచరణ రూపొందించింది. కేసీఆర్ అధ్యక్షతన ఎర్రవల్లిలో జరిగిన బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో నీరు అందుబాటులో ఉన్నా ప్రభుత్వం ఎత్తిపోకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేస్తే 60 టీఎంసీల నీరు అందుబాటులోకి వస్తుందని, ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. సెక్షన్ 22ఏ భూములు, విద్యుత్ కోతలు, రుణమాఫీ, పీఆర్సీ, డీఏలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి అంశాలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు. కేసీఆర్ అసెంబ్లీకి రాకపోవడానికి సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్న భాషే కారణమని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. హామీల అమలులో విఫలమైనందుకు ముందుగా సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. - కొత్త స్వరం న్యూస్, హైదరాబాద్

2

## బెంగళూరులో వర్జిన్ అట్లాంటిక్ విమానం అత్యవసర ల్యాండింగ్

టేకాఫ్ అయిన కొద్దిసేపటికే సాంకేతిక లోపం

తుమకూరు సమీపంలో అరగంటకు పైగా గాల్లో చక్కర్లు

270 మంది ప్రయాణికులతో సురక్షితంగా వెనక్కి ల్యాండింగ్

ప్రయాణికులు, సిబ్బంది క్షేమంగా ఉన్నట్లు వెల్లడి

విమాన సర్వీసును రద్దు చేసిన వర్జిన్ అట్లాంటిక్

బెంగళూరు, సెప్టెంబర్ 6 (కొత్తస్వరం) :




బెంగళూరు నుంచి లండన్ వెళ్లాల్సిన వర్జిన్ అట్లాంటిక్ విమానంలో సాంకేతిక లోపం తలెత్తడంతో టేకాఫ్ అయిన కొద్దిసేపటికే వెనక్కి తిరిగి వచ్చింది. సుమారు 270 మంది ప్రయాణికులతో ఉన్న ఈ విమానం ఆదివారం ఉదయం కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో సురక్షితంగా అత్యవసర ల్యాండింగ్ అయింది. ప్రయాణికులు, సిబ్బంది అంతా సురక్షితంగా ఉన్నారని అధికారులు ప్రకటించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే, వర్జిన్ అట్లాంటిక్ విమానానికి చెందిన ఋ317 సర్వీస్, బోయింగ్ 787-9 విమానం ఆదివారం ఉదయం 8:20 గంటలకు కెంపెగౌడ విమానాశ్రయం టెర్మినల్-2 నుంచి లండన్

(మిగతా 3వ పేజీలో..)

## ట్రాన్స్‌జెండర్ల వసూళ్లపై డీజీపీ సీరియస్

3

## తుక్కుగూడ నర్సు హత్యాచార ఘటనపై మెజిస్ట్రీరియల్ విచారణ

ఘటనను తీవ్రంగా పరిగణించిన సీఎం రేవంత్‌రెడ్డి

మెజిస్ట్రీరియల్ విచారణకు ఆదేశాలు



భద్రతా ఏర్పాట్లు, సంస్థ నిర్లక్ష్యంపై పరిశీలన

ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా సత్వర న్యాయానికి చర్యలు

బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ

2

## డీజీపీపై కవిత ఘాటు వ్యాఖ్యలు

సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన కానిస్టేబుల్‌పై ఆగ్రహం

కేవలం సస్పెండ్ చేసి సరిపెట్టారని కవిత మండిపాటు

కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీకి డిమాండ్

మహిళలకు రక్షణ లేకపోతే సాధారణ మహిళల పరిస్థితి ఏంటని ప్రశ్న

చర్యలు తీసుకోకపోతే అంతర్జాతీయ స్థాయిలో ప్రభుత్వ పరువు తీస్తానని హెచ్చరిక

3

## ధర్నాలు మాని అసెంబ్లీకి రండి..

సమాధానం చెప్పేందుకు సిద్ధం: శ్రీధర్‌బాబు

బీఆర్ఎస్ నాయకత్వం దిశానిర్దేశం కోల్పోయిందన్న మంత్రి



రోడ్లపై ధర్నాలు, మీడియా సమావేశాలు మాని అసెంబ్లీకి రావాలని సూచన

ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్న శ్రీధర్‌బాబు

బీఆర్ఎస్ హయాంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శ

కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి చర్చల్లో పాల్గొనాలని హితవు

3

## ఢిల్లీలో ఐదంతస్తుల భవనం కుప్పకూలి ముగ్గురి మృతి

సత్య నికేతన్‌లో ఘోర ప్రమాదం

శిథిలాల నుంచి ఆరుగురిని సురక్షితంగా వెలికితీసిన సహాయక బృందాలు

మరమ్మతు పనుల సమయంలో కూలిన పాత భవనం



ప్రభుత్వ నిర్లక్ష్యంపై విపక్షాల ఆగ్రహం

ఉన్నతస్థాయి విచారణకు కాంగ్రెస్, ఆప్ డిమాండ్

2

## సీఎం నివాసం వద్ద ఉద్యోగ సంఘాల నేతల ఘర్షణ

ఏపీ జేఏసీ, ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మధ్య వాగ్వివాదం

ప్రెస్‌మీట్‌ను అడ్డుకోవడంతో మొదలైన వివాదం

పోటాపోటీ నినాదాలతో ఉద్రిక్త పరిస్థితులు

పరస్పరం తోపులాటకు దిగిన ఇరువర్గాల నేతలు

సీనియర్ నాయకుల జోక్యంతో సద్దుమణిగిన గొడవ

అమరావతి, సెప్టెంబరు 6 (కొత్త స్వరం) :

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సమావేశం ముగిసిన అనంతరం ఉండవల్లిలోని సీఎం నివాసం వెలుపల ఉద్యోగ సంఘాల నేతల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఏపీ జేఏసీ, ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకుల మధ్య తీవ్ర వాగ్వివాదం, తోపులాటతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సీఎంతో భేటీ అనంతరం ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ మీడియాతో మాట్లాడుతుండగా ఏపీ జేఏసీ నాయకులు అక్కడికి చేరుకుని పోటాపోటీగా నినాదాలు చేశారు. సూర్యనారాయణ ప్రసంగాన్ని అడ్డుకోవడంతో వివాదం మొదలై, ఇరువర్గాల మధ్య మాటామాట పెరిగి తోపులాటకు దారితీసింది. ఈ సందర్భంగా సూర్యనారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ జేఏసీ నేతలపై మండిపడ్డారు. పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారుతుండటంతో ఏపీ జేఏసీ ఛైర్మన్ విద్యాసాగర్‌తో పాటు ఇతర సీనియర్ నాయకులు జోక్యం చేసుకుని ఇరువర్గాలకు సర్దిచెప్పారు. దీంతో వివాదం సద్దుమణిగింది.



## మున్సిపల్ ఎన్నికలకు కీలక ఉత్తర్వులు

2

## రాజమండ్రిలో కుండపోత.. రోడ్లన్నీ జలమయం

గంటపాటు ఏకధాటిగా భారీ వర్షం

ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వాన

ప్రధాన రహదారులు, లోతట్టు ప్రాంతాలు జలమయం

దానవాయిపేట, ఆవారోడ్డు, ప్రకాశ్ నగర్‌లో ట్రాఫిక్‌కు అంతరాయం

డ్రైనేజీ వ్యవస్థపై స్థానికుల అసహనం

2

## మాలలు సంఘటితం కావాలి

అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి

దళిత జాతికి దేవుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్

హక్కుల సాధనకు ఐక్యతే ప్రధాన బలం

2

అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి

విద్య, ఉద్యోగం, రాజకీయ రంగాల్లో మాలలు రాణించాలి

మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు కేడం సుబ్బరాయుడు

మాలలు ఐక్యంగా, సంఘటితంగా ముందుకు సాగాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు కేడం సుబ్బరాయుడు పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలే మాల సమాజానికి మార్గ దర్శకాలని పేర్కొన్నారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం వల్లే సామాజిక న్యాయం, సమానత్వం, హక్కుల పరిరక్షణకు బలమైన పునాది ఏర్పడిందన్నారు. మాలలు తమలోని చిన్నచిన్న విభేదాలను పక్కనపెట్టి హక్కుల సాధన కోసం ఒకే తాటిపైకి రావాలని సూచించారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే సామాజిక ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇచ్చినప్పుడే సమాజం బలోపేతమవుతుందని అన్నారు. మాల సమాజ యువత విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉన్నత ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా పిల్లల విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అంబేద్కర్ ఆలోచనలను పుస్తకాలకు పరిమితం చేయకుండా ఆచరణలో పెట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గ్రామస్థాయి నుంచి



రాష్ట్రస్థాయి వరకు మాలల సంఘటిత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసి సమస్యల పరిష్కారానికి ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాడుతామని తెలిపారు. మాలల ఐక్యత, దళిత సమాజ అభ్యున్నతి, అంబేద్కర్ ఆశయాల సాధనే లక్ష్యంగా మాల మహానాడు నిరంతరం పనిచేస్తుందని కేడం సుబ్బరాయుడు స్పష్టం చేశారు. - కొత్తస్వరం న్యూస్, బనగానపల్లె



# రాజమండ్రిలో కుండపోత.. రోడ్లన్నీ జలమయం

**గంటపాటు ఏకధాటిగా భారీ వర్షం**

**ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వాన**

**ప్రధాన రహదారులు, లోతట్టు ప్రాంతాలు జలమయం**

**దానవాయిపేట, ఆవారోడ్డు, ప్రకాశ్ నగర్‌లో ట్రాఫిక్‌కు అంతరాయం**

**డ్రైనేజీ వ్యవస్థపై స్థానికుల అసహనం**

**రాజమండ్రి, సెప్టెంబరు 6 (కొత్త స్వరం) :**

రాజమండ్రిలో ఆదివారం సాయంత్రం ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన కుండపోత వర్షం కురిసింది. సుమారు గంటపాటు ఏకధాటిగా వర్షం పడటంతో నగరంలోని ప్రధాన రహదారులు, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా పనిచేయకపోవడంతో వర్షపు నీరు రోడ్లపైనే నిలిచిపోయి చెరువులను తలపించాయి. ముఖ్యంగా దానవాయిపేట, ఆవారోడ్డు, ప్రకాశ్ నగర్‌తో పాటు పలు ప్రధాన కూడళ్లలో నీరు నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సాయంత్రం పనులపై బయటకు వెళ్లినవారు, ఇళ్లకు తిరిగి వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వాహనదారులు, పాదచారులు అవస్థలు పడ్డారు. చిన్నపాటి వర్షానికే నగరం జలదిగ్బంధంలో చిక్కుకోవడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేశారు. డ్రైనేజీ వ్యవస్థ వైఫల్యం కారణంగానే ఈ పరిస్థితి తలెత్తుతోందని ఆరోపించారు.



# హ్యుందాయ్ షోరూంలో భారీ అగ్నిప్రమాదం

**ఆటోనగర్‌లోని షోరూం పైఅంతస్తులో చెలరేగిన మంటలు**

**ఆదివారం సెలవు కావడంతో తప్పిన ప్రాణనష్టం**

**పలు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపు చేసిన సిబ్బంది**

**షార్ట్ సర్క్యూట్ కారణమై ఉండొచ్చని ప్రాథమిక అంచనా**

**భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం**

**విజయవాడ, సెప్టెంబరు 6 (కొత్త స్వరం) :**

విజయవాడ నగరంలోని ఆటోనగర్‌లో ఉన్న హ్యుందాయ్ కార్ల షోరూంలో ఆదివారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. షోరూంకు సెలవు కావడంతో సిబ్బంది, వినియోగదారులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రాణనష్టం తప్పింది. భవనం పైఅంతస్తు నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగి క్షణాల్లోనే అంతటా వ్యాపించాయి. దట్టమైన పొగ ఆ ప్రాంతాన్ని కమ్ముకోవడంతో స్థానికులు, వాహనదారులు భయాందోళనలకు గురయ్యారు. వెంటనే అగ్నిమాపక శాఖ, పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది పలు ఫైర్ ఇంజన్ల సాయంతో మంటలను అదుపులోకి తెచ్చేందుకు శ్రమించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగి ఉండవచ్చని అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది. మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చిన అనంతరం నష్టాన్ని అంచనా వేయనున్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, అగ్నిమాపక శాఖ అధికారులతో కలిసి ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.



# ఢిల్లీలో ఐదంతస్తుల భవనం కుప్పకూలి ముగ్గురి మృతి

**సత్య నికేతన్‌లో ఘోర ప్రమాదం**

**శిథిలాల నుంచి ఆరుగురిని సురక్షితంగా వెలికితీసిన సహాయక బృందాలు**

**మరమ్మతు పనుల సమయంలో కూలిన పాత భవనం**

**ప్రభుత్వ నిర్లక్ష్యంపై విపక్షాల ఆగ్రహం**

**ఉన్నతస్థాయి విచారణకు కాంగ్రెస్, ఆప్ డిమాండ్**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6 (కొత్తస్వరం) :**

దేశ రాజధాని ఢిల్లీలో ఆదివారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సౌత్ ఢిల్లీలోని సత్య నికేతన్ ప్రాంతంలో మరమ్మతు పనులు జరుగుతున్న ఐదంతస్తుల భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో ముగ్గురు మృతి చెందగా, ఇప్పటివరకు ఆరుగురిని సహాయక బృందాలు సురక్షితంగా వెలికితీశాయి. శిథిలాల కింద మరికొంతమంది చిక్కుకుని ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఉన్నతస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కూలిపోయిన భవనం సుమారు 40--50 ఏళ్ల నాటిది. బేస్‌మెంట్‌తో కలిపి మొత్తం ఐదు అంతస్తులున్న ఈ భవనాన్ని పేయింగ్ గెస్ట్ (పీజీ) వసతి గృహంగా ఉపయోగిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో బేస్‌మెంట్‌లో మరమ్మతు పనులు జరుగుతున్నాయి. శిథిలాల కింద నుంచి వెలికితీసిన ఒక వ్యక్తిని ఎయిమ్స్ ట్రామా సెంటర్‌కు తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ ఘటనపై కాంగ్రెస్ ఎంపీ దీపేందర్ సింగ్ హుడా మాట్లాడుతూ, ఇది రాజకీయ విమర్శలు చేసే సమయం కాదని, అయితే జవాబుదారీతనం ఎక్కడ అని ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో పీజీలు ఏ పరిస్థితుల్లో నడుస్తున్నాయో అందరికీ తెలుసని, వాటికి లేఅవుట్ ప్లాన్లను ఎవరు మంజూరు చేస్తున్నారని, అగ్నిమాపక భద్రతను ఎవరు ధ్రువీకరిస్తున్నారని ప్రశ్నించారు. మున్సిపల్ కార్పొరేషన్, ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యేల పాత్ర ఏమిటని నిలదీసిన ఆయన, ఎవరో ఒకరు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులే శిథిలాల నుంచి ముగ్గురిని బయటకు లాగారని, ప్రభుత్వం దీనికి సమాధానం చెప్పాలని కోరారు. ఆప్ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఈ ఘటనను అత్యంత విషాదకరమని అభివర్ణించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఢిల్లీలో ఇలాంటి ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని, ప్రభుత్వం ఇకనైనా నిద్రమత్తు వీడి పౌరుల భద్రతకు చర్యలు తీసుకోవాలని 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ప్రతిపక్ష నేత, మాజీ సీఎం అతిషి కూడా ఈ ఘటనపై ఉన్నతస్థాయి విచారణకు డిమాండ్ చేశారు. నిర్లక్ష్యానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటేనే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కావని ఆమె పేర్కొన్నారు. సమీపంలోనే ప్రచారం చేస్తున్న ఎన్ఎస్‌యూఐ జాతీయ అధ్యక్షుడు వినోద్ జాఖర్, తాము ఘటనాస్థలికి చేరుకుని ముగ్గురిని కాపాడామని తెలిపారు. ప్రమాద స్థలంలో విద్యార్థులకు చెందిన పుస్తకాలు కనిపించాయని, ప్రభుత్వ వైఫల్యమే ఈ దుర్ఘటనకు కారణమని ఆరోపించారు. ప్రమాదం జరిగిన భవనం పక్కనే ఉన్న పీజీలో నివసించే ఓ విద్యార్థి మాట్లాడుతూ, భోజనం చేశాక ఒక్కసారిగా భూకంపం వచ్చినట్లు భవనం కంపించిందని, బాల్కనీలోకి వచ్చి చూస్తే అంతా దుమ్ముతో నిండిపోయిందని తెలిపారు. కిందకు దిగాక భవనం కూలిందని అర్థమైందని, అధికారుల కంటే ముందే తాము ఒకరిని శిథిలాల నుంచి బయటకు లాగామని చెప్పారు. మరో ప్రత్యక్ష సాక్షి మాట్లాడుతూ, ఇంకా 20--30 మంది శిథిలాల కింద చిక్కుకుని ఉండవచ్చని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనతో స్థానికంగా భయాందోళనలు నెలకొన్నాయి.



# మున్సిపల్ ఎన్నికలకు కీలక ఉత్తర్వులు

**ఈవీఎంలతో మున్సిపల్ ఎన్నికలు**

**మేయర్లు, కార్పొరేటర్ల ఎన్నికల నియమావళి ఖరారు**

**జనరల్ అభ్యర్థులకు రూ.5 వేల డిపాజిట్**

**ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు రూ.2,500 డిపాజిట్**

**నేర చరిత్ర, ఆస్తులు, అప్పులపై అఫిడవిట్ తప్పనిసరి**

**అమరావతి, సెప్టెంబరు 6 (కొత్త స్వరం) :**




ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ఈవీఎంలను వినియోగించనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. కార్పొరేషన్లలో మేయర్లు, కార్పొరేటర్ల ఎన్నికల నియమావళిని ఖరారు చేస్తూ ప్రభుత్వం జీఓ 211ను జారీ చేసింది. నామినేషన్ డిపాజిట్‌ను జనరల్ అభ్యర్థులకు రూ.5 వేలుగా, ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు రూ.2,500గా నిర్ణయించింది. ఒక అభ్యర్థి నాలుగు సెట్ల నామినేషన్లు దాఖలు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. అభ్యర్థులు తమ నేర చరిత్ర, ఆస్తులు, అప్పులు, విద్యార్హతలకు సంబంధించిన వివరాలతో అఫిడవిట్‌ను తప్పనిసరిగా జత చేయాల్సి ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# కొత్త ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు దరఖాస్తుల స్వీకరణ

**సెప్టెంబరు 7 నుంచి 16 వరకు దరఖాస్తుల స్వీకరణ**

**రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఏర్పాట్లు**

**స్వర్ణ గ్రామం-స్వర్ణ వార్డు కేంద్రాల్లో దరఖాస్తులు**

**సెప్టెంబరు 17 నుంచి అర్హత పరిశీలన**

**సెప్టెంబరు 26లోగా ప్రభుత్వ ఆమోద ప్రక్రియ పూర్తి**



**అమరావతి, సెప్టెంబరు 6 (కొత్త స్వరం) :**

రాష్ట్రంలో కొత్త ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు సెప్టెంబరు 7 నుంచి 16 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా 'స్వర్ణ గ్రామం-స్వర్ణ వార్డు' కేంద్రాల్లో దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. సెప్టెంబరు 17 నుంచి 26 వరకు దరఖాస్తుదారుల అర్హత పరిశీలన, ధృవీకరణతో పాటు ప్రభుత్వ ఆమోద ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు వెల్లడించింది.

# మాలలు సంఘటితం కావాలి

**అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి**

**దళిత జాతికి దేవుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్**

**హక్కుల సాధనకు ఐక్యతే ప్రధాన బలం**

**అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి**

**విద్య, ఉద్యోగం, రాజకీయ రంగాల్లో మాలలు రాణించాలి**

**మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు కేడం సుబ్బరాయుడు**



**బనగానపల్లె, సెప్టెంబర్ 6 (కొత్తస్వరం) :**

మాలలు ఐక్యంగా, సంఘటితంగా ముందుకు సాగాలని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకుని ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు కేడం సుబ్బరాయుడు పిలుపునిచ్చారు. దళిత జాతికి అంబేద్కర్ దేవుడని, ఆయన అందించిన రాజ్యాంగం వల్లే దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం, హక్కుల పరిరక్షణకు బలమైన పునాది ఏర్పడిందని అన్నారు. ప్రతి మాల కుటుంబం అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని అర్థం చేసుకుని, భవిష్యత్ తరాలకు ఆయన స్ఫూర్తిని అందించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. విలేకరులతో కేడం సుబ్బరాయుడు మాట్లాడుతూ.. ఆదివారం బనగానపల్లెలోని తన స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. దళిత సమాజ అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. అణగారిన వర్గాలకు విద్య, సామాజిక గౌరవం, సమాన హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం లభించేందుకు అంబేద్కర్ చేసిన పోరాటం దేశ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని తెలిపారు. ఆయన రచించిన రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులను కల్పించిందని, అలాంటి మహనీయుడి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

**ఐక్యతతోనే హక్కుల సాధన..**

మాలలు తమలోని చిన్నచిన్న విభేదాలను పక్కన పెట్టి ఒకే తాటిపైకి రావాలని కేడం సుబ్బరాయుడు సూచించారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే సామాజిక ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇచ్చినప్పుడే సమాజం బలోపేతం అవుతుందని అన్నారు. మాల మహానాడు ద్వారా మాలల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, వాటి పరిష్కారం కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. సమాజంలో ఎవరికీ అన్యాయం జరగకుండా, ప్రతి ఒక్కరికీ రాజ్యాంగం కల్పించిన హక్కులు అందేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

**యువత విద్యపై దృష్టి పెట్టాలి..**

మాల సమాజ యువత విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. విద్య ద్వారానే ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించవచ్చని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉన్నత ఉద్యోగాలు సాధించడంతో పాటు పోటీ పరీక్షలకు సిద్ధమై ఉన్నత స్థానాలను అధిరోహించాలని యువతకు పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల చదువుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

**అంబేద్కర్ ఆశయాలే మార్గదర్శకం..**

అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడు కాదని, ఆయన దేశ ప్రజలందరికీ మార్గదర్శకుడని కేడం సుబ్బరాయుడు అన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం, సామాజిక న్యాయం వంటి విలువలను సమాజంలో బలంగా నిలబెట్టేందుకు అంబేద్కర్ జీవితాంతం కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను పుస్తకాల్లో చదవడంతో మాత్రమే పరిమితం కాకుండా, ఆచరణలో పెట్టాలని అన్నారు. దళిత సమాజం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అంబేద్కర్ చూపిన రాజ్యాంగబద్ధమైన మార్గంలో ముందుకు సాగాలని సూచించారు.

**సామాజిక గౌరవం కోసం సమష్టి కృషి..**

సమాజంలో మాలలకు సముచిత గౌరవం, హక్కులు, అవకాశాలు లభించేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని కేడం సుబ్బరాయుడు అన్నారు. మాలల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు సంఘటిత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయాలని, యువతను సామాజిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలని సూచించారు. అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని మాలలు ఐక్యంగా ముందుకు సాగితే సమాజంలో మరింత బలమైన మార్పు తీసుకురావచ్చని కేడం సుబ్బరాయుడు అన్నారు. దళిత సమాజంలోని ప్రతి కుటుంబం అంబేద్కర్ ఆలోచనలను తెలుసుకుని, రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ హక్కుల సాధనతో పాటు బాధ్యతలను కూడా నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. మాలల ఐక్యత, దళిత సమాజ అభ్యున్నతి, అంబేద్కర్ ఆశయాల సాధనే లక్ష్యంగా మాల మహానాడు నిరంతరం పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# తుక్కుగూడ నర్సు హత్యాచార ఘటనపై మెజిస్టీరియల్ విచారణ

**ఘటనను తీవ్రంగా పరిగణించిన సీఎం రేవంత్‌రెడ్డి**

**మెజిస్టీరియల్ విచారణకు ఆదేశాలు**

**భద్రతా ఏర్పాట్లు, సంస్థ నిర్లక్ష్యంపై పరిశీలన**

**ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా సత్వర న్యాయానికి చర్యలు**

**బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ**

**హైదరాబాద్, సెప్టెంబరు 6 (కొత్త స్వరం) :**

హైదరాబాద్ శివార్లలోని తుక్కుగూడలో ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సు హత్యాచారానికి గురైన ఘటనను ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తీవ్రంగా పరిగణించారు. ఘటనపై మెజిస్టీరియల్ విచారణకు ఆదేశించారు. ఘటనకు దారితీసిన పరిస్థితులు, బాధితురాలు నివసిస్తున్న వసతి ప్రదేశంలో భద్రతా ఏర్పాట్లు, సంబంధిత సంస్థ నిర్వహణలో నిర్లక్ష్యం ఏమైనా జరిగిందా, మహిళా ఉద్యోగుల భద్రతకు సంబంధించిన నిబంధనలు అమలయ్యాయా అనే అంశాలను విచారణలో పరిశీలించాలని స్పష్టం చేశారు. కేసులో నిందితుడిని పోలీసులు ఇప్పటికే అదుపులోకి తీసుకున్న నేపథ్యంలో దర్యాప్తును పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఫోరెన్సిక్ నివేదికలు, ఇతర సాంకేతిక ఆధారాల సేకరణను వేగంగా పూర్తి చేసి సమగ్ర ఛార్జ్‌షీట్ దాఖలు చేసేలా పోలీసు ఉన్నతాధికారులు కేసును నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. బాధిత కుటుంబానికి సత్వర న్యాయం అందేలా ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా విచారణ చేపట్టేందుకు చర్యలు ప్రారంభించాలని, న్యాయశాఖ, పోలీసు శాఖ, ప్రాసిక్యూషన్ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. ఇప్పటికే మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ధనసరి అనసూయ సీతక్క కుటుంబాన్ని పరామర్శించారని, ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఘటనకు కారణమైన వ్యవస్థాపరమైన లోపాలను గుర్తించి సరిదిద్దాలని అధికారులను ఆదేశించారు.

# అసెంబ్లీ తర్వాత కేసీఆర్ ప్రజా ఉద్యమం

**కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా భారీ ఉద్యమం**

**కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టులపై నిర్లక్ష్యమే కారణమన్న హరీశ్‌రావు**

**సీఎం రేవంత్ భాష వల్లే కేసీఆర్ సభకు రావట్లేదన్న వెల్లడి**

**అసెంబ్లీ లోపల, బయట సర్కారును నిలదీయాలని బీఆర్ఎస్ నిర్ణయం**

**ముందు రేవంత్ రాజీనామా చేయాలని హరీశ్‌రావు డిమాండ్**

**హైదరాబాద్, సెప్టెంబర్ 6 (కొత్తస్వరం) :**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ సిద్ధమైంది. సోమవారం ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాల తర్వాత, కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేరుగా భారీ ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించనున్నారని పార్టీ ప్రకటించింది. ఆదివారం ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ అధ్యక్షతన జరిగిన బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. సమావేశం అనంతరం వివరాలను అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు మీడియాకు వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో నీళు అందుబాటులో ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే నీటిని ఎత్తిపోకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆయన ఆరోపించారు. తమ ప్రభుత్వం 80 శాతం పూర్తి చేసిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు మిగిలిన పనులు పూర్తిచేస్తే 60 టీఎంసీల నీరు అందుబాటులోకి వస్తుందని, కానీ కాంగ్రెస్ సర్కారు కక్షపూరితంగా దాన్ని పక్కనపెట్టిందని విమర్శించారు. "ఈ రెండు ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా, రాబోయే రోజుల్లో స్వయంగా కేసీఆర్ లక్షలాది మందితో ప్రత్యక్ష ప్రజా ఉద్యమానికి నాయకత్వం వహించాలని ఈ సమావేశంలో నిర్ణయించాం" అని హరీశ్‌రావు తెలిపారు. అసెంబ్లీలోనూ ప్రభుత్వాన్ని పలు అంశాలపై నిలదీస్తామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. సెక్షన్ 22ఏ కింద భూములను 'నిషేధిత జాబితా'లో చేర్చి రైతులను వేధించడం, విద్యుత్ కోతలు, రుణమాఫీ వైఫల్యం, పాలిటెక్నిక్ జీవో 97 రద్దు, సింగరేణి కుంభకోణాలు, పీఆర్సీ, డీఏలు, ఈహెచ్ఎస్ అమలులో వైఫల్యాలపై ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నిస్తామన్నారు. అసెంబ్లీకి కేసీఆర్ హాజరుకాకపోవడంపై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలను హరీశ్‌రావు తిప్పికొట్టారు. "ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వాడే వీధి స్థాయి భాషను వినడానికి కేసీఆర్ అసెంబ్లీకి రావాల్సిన అవసరం లేదు" అని ఆయన వ్యాఖ్యానించారు. గతంలో ఎన్టీఆర్, జయలలిత, చంద్రబాబు వంటి నేతలు శాసనసభలో అవమానాలకు గురైనప్పుడు సభను బహిష్కరించి, ప్రజా తీర్పుతో తిరిగి ముఖ్యమంత్రులుగా వచ్చారని, కేసీఆర్ కూడా అదే మార్గంలో పయనిస్తున్నారని అన్నారు. ప్రతిపక్ష నేత భద్రత ఖర్చుపై మాట్లాడే సీఎం రేవంత్‌రెడ్డి, కనీసం వార్డు మెంబర్‌గా కూడా లేని తన సోదరుడు తిరుపతిరెడ్డికి నలుగురు గన్‌మెన్లను పెట్టి రూ.40 కోట్లు ఖర్చు చేస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. 30 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశాన్ని కూడా సభలో ప్రస్తావిస్తామన్నారు. ప్రజా సమస్యలపై సమగ్ర చర్చకు వీలుగా అసెంబ్లీ సమావేశాలను నెల రోజుల పాటు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ రాజీనామా చేయాలన్న కాంగ్రెస్ డిమాండ్‌పై స్పందిస్తూ, 'ఆరు గ్యారెంటీలు', రుణమాఫీ హామీని నిలబెట్టుకోనందుకు ముందుగా సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. పాలన చేతకాక, ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుండటంతోనే కేసీఆర్ రాజీనామా అంశాన్ని తెరపైకి తెచ్చి ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్నా, విద్యార్థులు, నిరుద్యోగులు, రైతులు, మహిళలు, దళిత, గిరిజన, బీసీ వర్గాలను దారుణంగా మోసం చేసిందని విమర్శించారు.

# హైదరాబాద్‌లో అహింసా స్థూపం

**మియాపూర్‌లో అహింసా స్థూపం ఆవిష్కరించిన కిషన్‌రెడ్డి**

**అహింస బలహీనత కాదు.. గొప్ప బలం: కేంద్రమంత్రి**

**స్థూపం ఏర్పాటులో చొరవ తీసుకున్న జైన మహిళలకు అభినందనలు**

**వికసిత్ భారత్ లక్ష్య సాధనకు ఐక్యత అవసరం**

**సాంకేతికతతో పాటు సాంస్కృతిక విలువలను కాపాడుకోవాలని యువతకు సూచన**

**హైదరాబాద్, సెప్టెంబర్ 6 (కొత్తస్వరం) :**

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి ఆదివారం హైదరాబాద్‌లోని మియాపూర్‌లో 'అహింసా స్థూపం'ను ఆవిష్కరించారు. శాంతి, అహింస అనే గొప్ప సందేశాన్ని సమాజంలో మరింత బలంగా చాటిచెప్పేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ, ఇది కేవలం ఒక కట్టడం ఆవిష్కరణ కాదని, శాంతి, అహింస వంటి కాలాతీతమైన సిద్ధాంతాలను పరిరక్షించి, భవిష్యత్ తరాలకు అందించే గొప్ప ప్రయత్నమని స్పష్టం చేశారు. భగవాన్ మహావీరుడి సందేశమైన 'పరస్పరోపగ్రహో జీవానామ్' అనే సూక్తికున్న ప్రాధాన్యతను ఆయన వివరించారు. 'జీవులన్నీ పరస్పర మద్దతు, సహకారంతో ముడిపడి ఉంటాయి' అని దీని అర్థమని, ఈ సూక్తిని స్థూపంపై చెక్కారని తెలిపారు. ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో హింస, ఘర్షణలు కొనసాగుతున్న తరుణంలో పరస్పర గౌరవం, శాంతియుత సహజీవనం అనే సందేశం ఎంతో అవసరమని ఆయన నొక్కిచెప్పారు. భారత్ ఎల్లప్పుడూ అహింసా మార్గాన్నే అనుసరించిందని, కశ్మీర్‌లో హింసకు ముగింపు పలికి, శాంతిని పునరుద్ధరించడానికి ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ప్రస్తావించారు. అహింస అనేది బలహీనత కాదని, అదొక గొప్ప బలమని అన్నారు. అహింసా స్థూపం ఏర్పాటుకు చొరవ తీసుకోవడం ద్వారా 'నారీశక్తి' స్ఫూర్తిని, మహిళా నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధిని ఇది ప్రతిబింబిస్తోందని ప్రశంసించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన జైన సమాజ మహిళలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో మహిళలే అభివృద్ధికి చోదకశక్తిగా నిలుస్తున్నారని, శాసనసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించే 'నారీశక్తి వందన్ అధినియమ్' ఇందుకు నిదర్శనమని తెలిపారు. హైదరాబాద్ విభిన్న సంస్కృతులకు నిలయమని, నగరం సాధిస్తున్న ప్రగతి వెనుక ఈ వైవిధ్యమే కీలక శక్తిగా ఉందని కిషన్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. మహానగర ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అభివృద్ధిలో జైన, బ్రాహ్మణ, మహేశ్వరి వంటి వర్గాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. 'వికాస్ భీ, విరాసత్ భీ' (అభివృద్ధితో పాటు వారసత్వం) అనే స్ఫూర్తితో 'వికసిత్ భారత్ 2047' లక్ష్య సాధనలో హైదరాబాద్ ముఖ్యపాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమాజాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్న స్వార్థ శక్తులను ఓడించడానికి అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. నేటి యువత (జెన్-జీ) సాంకేతికతతో ప్రపంచాన్ని జయించాలని, అదే సమయంలో భారతీయ సాంస్కృతిక విలువలను ఎన్నడూ విస్మరించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కె. విశ్వేశ్వర్‌రెడ్డి, జైన సమాజ ప్రతినిధులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



# ధర్నాలు మాని అసెంబ్లీకి రండి..

**సమాధానం చెప్పేందుకు సిద్ధం: శ్రీధర్‌బాబు**

**బీఆర్ఎస్ నాయకత్వం దిశానిర్దేశం కోల్పోయిందన్న మంత్రి**

**రోడ్లపై ధర్నాలు, మీడియా సమావేశాలు మాని అసెంబ్లీకి రావాలని సూచన**

**ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్న శ్రీధర్‌బాబు**

**బీఆర్ఎస్ హయాంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శ**

**కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి చర్చల్లో పాల్గొనాలని హితవు**

**హైదరాబాద్, సెప్టెంబరు 6 (కొత్త స్వరం) :**

తెలంగాణలో ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకత్వం పూర్తిగా దిశానిర్దేశం కోల్పోయి పక్కదారి పడుతోందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విమర్శించారు. రోడ్లపై అనవసర ధర్నాలు, మీడియా ముందు మాట్లాడటం మాని నేరుగా అసెంబ్లీ సమావేశాలకు వచ్చి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ప్రతి అంశానికీ సమాధానం చెప్పేందుకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత జవాబుదారీతనంతో పనిచేస్తోందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నిలబెట్టుకుంటోందన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ రేషన్ కార్డులతో పాటు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తోందని తెలిపారు. మహిళలకు ప్రభుత్వం కల్పించిన ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని బీఆర్ఎస్, బీజేపీ నేతల కుటుంబ సభ్యులు కూడా వినియోగించుకోవడం లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌పై బీఆర్ఎస్, బీజేపీలు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నాయని, దీనిని తెలంగాణ ప్రజలు తిప్పికొడతారని అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్వయంగా అసెంబ్లీకి వచ్చి చర్చల్లో పాల్గొనాలని సూచించారు. రేవంత్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న కేటీఆర్, హరీశ్‌రావులు గతంలో తమ ప్రభుత్వ హయాంలో ఇదే హామీలపై కేసీఆర్‌ను ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. బీఆర్ఎస్ నేతలు ఇప్పటికైనా తమ వైఖరి మార్చుకోకపోతే భవిష్యత్తులోనూ వీధుల్లోనే మిగిలిపోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# 2040 వరకు తెలంగాణలో కాంగ్రెస్‌దే అధికారం: మహేశ్ గౌడ్

**నీళ్లు, నిధులు, నియామకాల కోసమే కాంగ్రెస్ పోరాటం**

**కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమన్న టీపీసీసీ అధ్యక్షుడు**

**కేటీఆర్ సోషల్ మీడియాకే పరిమితమయ్యారని విమర్శ**

**కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడాలని హితవు**

**2040 వరకు కాంగ్రెస్‌దే అధికారం.. బీఆర్ఎస్ మొక్క వాడిపోయిందని వ్యాఖ్య**

**హైదరాబాద్, సెప్టెంబరు 6 (కొత్త స్వరం) :**

తెలంగాణ ప్రజల ఆకాంక్షలైన నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తాము పోరాటాలు చేశామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. కేసీఆర్ రాజీనామా చేయాలంటూ హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద కాంగ్రెస్ నిర్వహించిన మహాధర్నాలో ఆయన మాట్లాడుతూ.. వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనకు, పదేళ్ల బీఆర్ఎస్ పాలనకు మధ్య ఉన్న తేడాపై ఎక్కడైనా బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, ఈ సవాల్‌ను స్వీకరించే ధైర్యం బీఆర్ఎస్ నేతలకు ఉందా అని ప్రశ్నించారు. గతంలో కేసీఆర్ చేసిన భారీ అప్పులను మోస్తూనే తమ ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కేటీఆర్ కేవలం సోషల్ మీడియాకే పరిమితమై క్షణికానందం పొందుతున్నారని, చదువుకున్నప్పటికీ సంస్కారం లేని రీతిలో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ సంస్కృతిని కాపాడుతూ గద్దర్, అందెశ్రీ, పూలే, సర్దార్ సర్వాయి పాపన్న వంటి మహనీయులను గౌరవించిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. కేసీఆర్ తన కొడుకు, అల్లుడి రాజకీయ ప్రయోజనాల కోసం ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని, అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడటంలో విఫలమయ్యారని ఆరోపించారు. కేసీఆర్ చేతకాకపోతే రాజీనామా చేసి తప్పుకోవాలని హితవు పలికారు. తెలంగాణను దశాబ్దాల పాటు పాలించే శక్తి కాంగ్రెస్‌కు ఉందని, 2040 వరకు రాష్ట్రంలో తమ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని మహేశ్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ మట్టిలో బీఆర్ఎస్ అనే మొక్క ఇప్పటికే వాడిపోయిందని, బీజేపీ అనే మొక్క అసలు మొలకెత్తదని ఎద్దేవా చేశారు.

# డీజీపీపై కవిత ఘాటు వ్యాఖ్యలు

**సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన కానిస్టేబుల్‌పై ఆగ్రహం**

**కేవలం సస్పెండ్ చేసి సరిపెట్టారని కవిత మండిపాటు**

**కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీకి డిమాండ్**

**మహిళలకు రక్షణ లేకపోతే సాధారణ మహిళల పరిస్థితి ఏంటని ప్రశ్న**

**చర్యలు తీసుకోకపోతే అంతర్జాతీయ స్థాయిలో ప్రభుత్వ పరువు తీస్తానని హెచ్చరిక**



**హైదరాబాద్, సెప్టెంబర్ 6 (కొత్తస్వరం) :**

తనపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన కానిస్టేబుల్‌ను కేవలం సస్పెండ్ చేసి సరిపెట్టారంటూ తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలను దూషిస్తే మూడేళ్ల జైలు శిక్ష పడే చట్టాలు ఉన్నప్పటికీ పోలీసు యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని, సదరు కానిస్టేబుల్‌పై కఠిన చర్యలు తీసుకోకపోతే అంతర్జాతీయ స్థాయిలో ఈ ప్రభుత్వ పరువు తీస్తానని హెచ్చరించారు. బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన కవిత, "డీజీపీ గారికి ఇద్దరు కోడళ్లు ఉన్నారు. వారిపై ఇలాగే కామెంట్లు చేస్తే ఊరుకుంటారా? నాలాంటి ప్రజాప్రతినిధికే రక్షణ లేకపోతే సాధారణ మహిళల పరిస్థితి ఏమిటి?" అని ప్రశ్నించారు. రాష్ట్రంలో డీజీపీ బాధ్యతలు స్వీకరించాకే క్రైమ్ రేటు పెరిగిందని, గంజాయి విక్రయాలపై సిగ్గుచేటు వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు తెలంగాణ ఉద్యమకారుల కాళ్లు పట్టుకున్న రేవంత్‌రెడ్డి, అధికారంలోకి వచ్చాక మూడేళ్ల పాలనలో వారిని పూర్తిగా విస్మరించారని కవిత ధ్వజమెత్తారు. ఉద్యమకారుల్లో ఉన్న నమ్మకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వమ్ము చేసిందని, ఇక మిగిలింది ఆమరణ దీక్ష మాత్రమేనని స్పష్టం చేశారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లోనే ఉద్యమకారుల సంక్షేమంపై స్పష్టమైన గడువుతో కూడిన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని తప్పుడు లెక్కలు చూపిన కాంగ్రెస్, ఇప్పుడు బీసీల కోసం ధర్నాలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

# ట్రాన్స్‌జెండర్ల వసూళ్లపై డీజీపీ సీరియస్

**బలవంతపు వసూళ్లపై ప్రత్యేక డ్రైవ్‌కు ఆదేశాలు**

**చింతల్‌లో రూ.50 వేలు డిమాండ్ చేసిన ఘటన వైరల్**

**అన్ని కమిషనరేట్ల పరిధిలో తనిఖీలు చేపట్టాలని సూచన**

**గతంలోనూ ఇలాంటి దందాలను అరికట్టామని వెల్లడి**

**ప్రభుత్వ ప్రోత్సాహంతో పలువురు మంచి పేరు తెచ్చుకుంటున్నారని ప్రశంస**

**హైదరాబాద్, సెప్టెంబర్ 6 (కొత్తస్వరం) :**

కొందరు ట్రాన్స్‌జెండర్లు శుభకార్యాల వద్ద బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్న ఘటనలపై తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ తీవ్రంగా స్పందించారు. ఇలాంటి బెదిరింపులు, బలవంతపు వసూళ్లను అరికట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా మరోసారి ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని అన్ని కమిషనరేట్ల సీపీలను ఆదేశించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఇటీవల హైదరాబాద్‌లోని చింతల్‌లో ఓ గృహప్రవేశ వేడుకలో ట్రాన్స్‌జెండర్లు రూ.50,000 డిమాండ్ చేసిన ఘటన సోషల్ మీడియాలో వైరల్ అయిన నేపథ్యంలో డీజీపీ ఈ ప్రకటన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. సెప్టెంబర్ 4న చింతల్ ప్రాంతంలో ఓ కుటుంబం తమ నూతన గృహంలోకి ప్రవేశించేందుకు రాగా, కొందరు ట్రాన్స్‌జెండర్లు వారిని అడ్డుకున్నారు. ఇంట్లోకి వెళ్లాలంటే రూ.50,000 ఇవ్వాల్సిందేనని పట్టుబట్టారు. అంత మొత్తం ఇచ్చుకోలేమని బాధితులు చెప్పినా వినకుండా అసభ్యంగా ప్రవర్తించి, శాపనార్థాలు పెట్టారని బాధితురాలు వీడియో ద్వారా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వ్యాపించడంతో, ఇలాంటి వసూళ్ల దందాలపై కఠిన చర్యలు తీసుకోవాలని నెటిజన్లు పోలీసులను కోరారు. ఈ ఘటనపై స్పందించిన డీజీపీ సీవీ ఆనంద్, ఇటీవల కాలంలో ఇలాంటి ఫిర్యాదులు తన దృష్టికి వస్తున్నాయని అంగీకరించారు. తాను హైదరాబాద్ సీపీగా ఉన్నప్పుడు కూడా ఇలాంటి బెగ్గింగ్ రాకెట్లు, బలవంతపు వసూళ్లపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి నియంత్రించినట్లు గుర్తుచేశారు. ఇప్పుడు మళ్లీ అదే తరహా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. అదే సమయంలో, ట్రాన్స్‌జెండర్ల జీవనోపాధికి తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని డీజీపీ ప్రస్తావించారు. ప్రభుత్వ చొరవతో ఎందరో ట్రాన్స్‌జెండర్లు ట్రాఫిక్ అసిస్టెంట్లుగా, ఇతర విభాగాల్లో ఉద్యోగాలు పొంది ఎలాంటి ఫిర్యాదులు లేకుండా మంచి పేరు తెచ్చుకుంటున్నారని ఆయన వివరించారు.



# కౌలు రైతుల డబ్బులు ఇప్పించాలని ఎమ్మెల్యేలను కోరిన రైతు

**భూముల కౌలు రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి**

**ఎమ్మెల్యేల సమావేశంలో సమస్యను వివరించిన బీవీ నాగేశ్వరరావు**


**సూపర్ ఎల్‌నినో ప్రభావంతో నష్టపోయిన కౌలు రైతులు**

**భూ యజమానులతో మాట్లాడి డబ్బులు ఇప్పించాలని విజ్ఞప్తి**

**కమిటీ ఏర్పాటు చేసి న్యాయం చేస్తామని ఎమ్మెల్యేల భరోసా**

**పాములపాడు, సెప్టెంబరు 6 (కొత్త స్వరం) :**

మండల కేంద్రమైన ఎర్రగూడూరు గ్రామ సమీపంలోని తుడిచెర్ల--వేల్పనూరు కేసీ కెనాల్ లాకిన్స్ వద్ద రైతులు, ఎమ్మెల్యేల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బుద్దానగర్ గ్రామానికి చెందిన కౌలు రైతు బీవీ నాగేశ్వరరావు మాట్లాడుతూ.. సూపర్ ఎల్‌నినో ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొన్న కౌలు రైతులకు న్యాయం చేయాలని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి, నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షులు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డిని కోరారు. ముందుగానే డబ్బులు చెల్లించి కౌలుకు తీసుకున్న పొలాలకు సంబంధించి భూ యజమానులతో మాట్లాడి తమ డబ్బులు తిరిగి ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎమ్మెల్యేలు స్పందిస్తూ గ్రామ పెద్దలు, నాయకులు కలిసి కమిటీగా ఏర్పడి కౌలు రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో కౌలు రైతులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీసీ చైర్మన్ కట్ట పరమేశ్వరరెడ్డి, కేసీ కెనాల్ చైర్మన్ జి. తిమ్మారెడ్డి, ఎర్రగూడూరు చెల్లె హరినాథ్‌రెడ్డి, మండల మాంద్రా సేవాదళ్ నాయకుడు భావన రాము, రెండు నియోజకవర్గాలకు చెందిన రైతులు, నాయకులు పాల్గొన్నారు.










# తాగునీటి అవసరాల కోసమే కేసీ కెనాల్ నీటి విడుదల









**వేల్పనూరు, తూడిచెర్ల సబ్‌కెనాల్స్‌కు నీటి విడుదల**

**ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యేలు బుడ్డా, గౌరు చరిత**

**2027 జూన్ వరకు ఎల్‌నినో ప్రభావం ఉండొచ్చని వెల్లడి**

**పంటలు వేయొద్దని రైతులకు ఎమ్మెల్యేల సూచన**

**కౌలు డబ్బులు తిరిగి ఇప్పించాలని రైతుల విజ్ఞప్తి**

**పాములపాడు, సెప్టెంబరు 6 (కొత్త స్వరం) :**

పాములపాడు మండలంలోని ఎర్రగూడూరు గ్రామం వద్ద కేసీ కెనాల్ లాక్‌ఇన్స్ వద్ద శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి వేల్పనూరు, తూడిచెర్ల సబ్‌కెనాల్స్‌కు నీటిని విడుదల చేశారు. అనంతరం గంగమ్మకు సారె సమర్పించారు. ఈ సందర్భంగా రైతులతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యేలు మాట్లాడుతూ సూపర్ ఎల్‌నినో పరిస్థితులను రైతులు అర్థం చేసుకోవాలని, ఎల్‌నినో ప్రభావం 2027 జూన్ వరకు కొనసాగే అవకాశం ఉందని తెలిపారు. రైతులు పంటలు వేసుకోవద్దని, విడుదల చేసిన నీటిని ప్రజలు, పశువుల తాగునీటి అవసరాలకే వినియోగించుకోవాలని సూచించారు. ఇప్పటికే పలు గ్రామాల్లో బావులు, బోర్లు ఎండిపోవడంతో తాగునీటి ఇబ్బందులు ప్రారంభమయ్యాయని, తాగునీటి సమస్యను అధిగమించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. కమిటీలు ఏర్పాటు చేసుకుని సమన్వయంతో అన్ని గ్రామాలకు నీటి సరఫరా జరిగేలా చూడాలని రైతులకు పిలుపునిచ్చారు. వైసీపీ నాయకుల మాటలు నమ్మి పంటలు వేసుకుని నష్టపోవద్దని సూచించారు. సూపర్ ఎల్‌నినో ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఎండలు నమోదవుతున్నాయని పేర్కొన్నారు. సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండుతాయనే ఆశతో కౌలు రైతులు భూములు తీసుకున్నారని, అయితే ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు లేకపోవడంతో దేవుడి మాన్యాలు, ఇతర భూములకు కట్టిన కౌలు డబ్బులను తిరిగి ఇప్పించాలని రైతులు ఎమ్మెల్యేలను కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, డీసీ చైర్మన్ కట్ట పరమేశ్వరరెడ్డి, పాములపాడు మండల నాయకులు మద్దూరు జి.తిమ్మారెడ్డి, ఎర్రగూడూరు చెల్లె హరినాథ్‌రెడ్డి, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి, మిట్టకందల మాజీ సర్పంచ్ జి.హరిప్రసాద్ యాదవ్, టీడీపీ మండల కల్చరల్ అధ్యక్షుడు భావన వినోద్‌కుమార్, నాయకులు భావన రాము, బీవీ నాగేశ్వరరావు, శివశంకర్ స్వామి, కేసీ కెనాల్ నంద్యాల ఈఈ సి.ప్రతాప్, కర్నూలు డీఈ ఎన్.ప్రసాదరావు, నంద్యాల డీఈఈ రవికుమార్, నంద్యాల ఏఈ వెంకటేశ్వర్లు, పాములపాడు ఎస్సై పి.తిరుపాలు, కొత్తపల్లి ఎస్సై జయశేఖర్, కానిస్టేబుళ్లు పి.కృష్ణనాయక్, చౌదరి, రెండు నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ మెట్రోకు కొత్త కోచ్‌లు

**కొత్త కోచ్‌ల ఏర్పాటుకు ప్రభుత్వ సన్నాహాలు**

**పాత సిగ్నలింగ్ వ్యవస్థతో అనుసంధానంపై సవాలు**

**సిగ్నలింగ్ వ్యవస్థ ఆధునికీకరణకు డీఎంఆర్‌సీ సూచన**

**60 కొత్త కోచ్‌ల కొనుగోలుకు నిర్ణయం**

**భద్రత, వేగం, సమయపాలన మెరుగుపడే అవకాశం**

**హైదరాబాద్, సెప్టెంబరు 6 (కొత్త స్వరం):**

పెరుగుతున్న ప్రయాణికుల రద్దీని తగ్గించేందుకు హైదరాబాద్ మెట్రోలో 60 కొత్త కోచ్‌లు, అంటే 10 మూడు కోచ్‌ల రైలు సెట్లను కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించగా, పాత సిగ్నలింగ్ వ్యవస్థతో కొత్త కోచ్‌ల అనుసంధానం సాంకేతిక సవాలుగా మారింది. ప్రస్తుతం 57 రైలు సెట్లు అందుబాటులో ఉండగా, దాదాపు 12 ఏళ్ల నాటి సాంకేతికతతో నడుస్తున్న వ్యవస్థలో కొత్త కోచ్‌లను ప్రవేశపెట్టడంపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. పాత సాంకేతికతకు అనుగుణంగా కొత్త కోచ్‌లను తయారు చేయించడం కంటే మొత్తం సిగ్నలింగ్, ట్రైన్ కంట్రోల్ వ్యవస్థను ఆధునికీకరించడమే దీర్ఘకాలంలో ప్రయోజనకరమని డీఎంఆర్‌సీ నిపుణులు సూచించినట్లు సమాచారం. సిగ్నలింగ్ వ్యవస్థను అప్‌గ్రేడ్ చేసి పాత కోచ్‌లలో అవసరమైన మార్పులు చేస్తే భవిష్యత్తులో కొత్త రైళ్ల సమీకరణ సులభమవడంతో పాటు భద్రత, వేగం, సమయపాలన మెరుగుపడతాయని నిపుణులు భావిస్తున్నారు. ఈ సూచనల ఆధారంగా తుది నిర్ణయం తీసుకునేందుకు హైదరాబాద్ మెట్రో అధికారులు కసరత్తు చేస్తున్నారు.

# బెంగళూరులో వర్జిన్ అట్లాంటిక్ విమానం అత్యవసర ల్యాండింగ్

(మొదటి పేజీ తరువాయి)

హీత్రూకు బయలుదేరింది. అయితే టేకాఫ్ అయిన కొద్దిసేపటికే విమానంలో సాంకేతిక సమస్యను పైలట్లు గుర్తించారు. దీంతో లండన్ ప్రయాణాన్ని కొనసాగించకుండా ముందుజాగ్రత్త చర్యగా విమానాన్ని వెనక్కి మళ్లించాలని నిర్ణయించారు. బెంగళూరు విమానాశ్రయానికి తిరిగి వచ్చే ముందు విమానాన్ని సుమారు అరగంటకు పైగా తుమకూరు సమీపంలోని గగనతలంలో చక్కర్లు కొట్టించారు. అనంతరం కెంపెగౌడ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. విమానాశ్రయ నిర్వాహక సంస్థ అయిన బెంగళూరు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ (బీఐఏఎల్) ప్రయాణికులందరూ క్షేమంగా ఉన్నట్లు ధ్రువీకరించింది. ఈ ఘటనపై వర్జిన్ అట్లాంటిక్ సంస్థ ఒక ప్రకటన విడుదల చేసింది. "సాంకేతిక సమస్య కారణంగా బెంగళూరు-లండన్ విమానం వెనక్కి తిరిగి వచ్చింది. విమానం సురక్షితంగా ల్యాండ్ అయింది. ఈ సర్వీస్‌ను రద్దు చేశాం. ప్రయాణికులు, సిబ్బంది భద్రతే మాకు అత్యంత ముఖ్యం. కలిగిన అసౌకర్యానికి ప్రయాణికులకు క్షమాపణలు చెబుతున్నాం. ప్రభావితమైన వారికి మా బృందాలు సహకరిస్తున్నాయి. వీలైనంత త్వరగా ప్రత్యామ్నాయ విమానాల్లో వారికి సీట్లు కేటాయించేందుకు కృషి చేస్తున్నాం" అని ఆ ప్రకటనలో పేర్కొంది. విమానంలో తలెత్తిన సాంకేతిక సమస్యకు కచ్చితమైన కారణమేమిటనేది ఇంకా తెలియరాలేదు. విమానాశ్రయ అధికారులు ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. ప్రముఖ వ్యాపారవేత్త సర్ రిచర్డ్ బ్రాన్సన్ స్థాపించిన వర్జిన్ గ్రూప్‌కు ఈ ఎయిర్‌లైన్స్‌లో 51 శాతం వాటా ఉండగా, మిగిలిన 49 శాతం వాటాను అమెరికాకు చెందిన డెల్టా ఎయిర్‌లైన్స్ కలిగి ఉంది.

# ఇందర్చేడ్‌లో గడప గడపకు విజయక్క శ్రీమంత కానుక

**కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం**

**గడప గడపకు వెళ్లి ఘనంగా శ్రీమంత వేడుకలు**

**చీర సారెలతో మహిళలకు సత్కారం**

**ఇందర్చేడ్ గ్రామంలో ప్రత్యేకంగా నిర్వహణ**

**కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు**



**బషీరాబాద్, సెప్టెంబరు 6 (కొత్త స్వరం) :**

తాండూర్‌తో పాటు బషీరాబాద్ మండలం ఇందర్చేడ్ గ్రామంలో కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గడప గడపకు వెళ్లి శ్రీమంత కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కంజర్ల విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలకు చీర సారెలను అందించి సత్కరించారు. కార్యక్రమంలో జగదీష్, సల్మాన్, సైభాష్ తదితరులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పైలెట్ రోహిత్ రెడ్డికి కంకణం కట్టిన యువనాయకుడు ఇర్ఫాన్

**బషీరాబాద్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై నిరసన**

**కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి**

**మాజీ ఎమ్మెల్యేకు కంకణం కట్టిన యువనాయకుడు ఇర్ఫాన్**

**రాబోయే రోజుల్లో మంచి జరగాలని ఆకాంక్ష**

**వచ్చే ఎన్నికల్లో విజయం సాధించాలని ఆకాంక్ష**



**బషీరాబాద్, సెప్టెంబరు 6 (కొత్త స్వరం) :**

బషీరాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిర్వహించిన నిరసన కార్యక్రమానికి తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మైల్వార్ గ్రామానికి చెందిన యువనాయకుడు ఇర్ఫాన్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డికి కంకణం కట్టారు. రాబోయే రోజుల్లో ఆయనకు మంచి జరగాలని, వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సహాయానికి రూ.4 లక్షల ఎల్‌ఓసీ అందజేత


**నర్మదాస్ సాధన్‌కు వైద్య చికిత్స కోసం ఆర్థిక సాయం**

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎల్‌ఓసీ అందజేత**

**పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చొరవ**

**ఆపదలో ప్రజలకు అండగా ఉంటామన్న ఎమ్మెల్యే**

**కార్యక్రమంలో పాల్గొన్న మండల, టౌన్ నాయకులు**



**మణుగూరు, సెప్టెంబరు 6 (కొత్త స్వరం) :**

గుండాల మండలం గుండాల గ్రామానికి చెందిన నర్మదాస్ సాధన్‌కు వైద్య చికిత్స నిమిత్తం రూ.4 లక్షల విలువైన ఎల్‌ఓసీని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అందజేశారు. మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆపద సమయంలో ప్రజలకు అండగా నిలవడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. పినపాక నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు కురం రవి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# భోగాపురంలో యువకుడిని బైక్‌కు కట్టి ఈడ్చుకెళ్లిన మెకానిక్

**బైక్ రిపేర్ డబ్బుల కోసం యువకుడిపై దాడి**

**రాత్రంతా మెకానిక్ షెడ్‌లో నిర్బంధించి చిత్రహింసలు**

**చేతులు, మెడకు తాళ్లు కట్టి రోడ్డుపై ఈడ్చుకెళ్లిన వైనం**

**ప్రధాన నిందితుడు మహేశ్‌తో పాటు ఐదుగురి అరెస్ట్**

**హత్యాయత్నం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు**



**భోగాపురం, సెప్టెంబరు 6 (కొత్త స్వరం) :**

విజయనగరం జిల్లా భోగాపురంలో చిన్నపాటి నగదు బాకీ విషయంలో ఓ యువకుడిపై అమానుషంగా దాడి చేసిన ఘటన కలకలం రేపింది. రామచంద్రరాజుపేటకు చెందిన రాజేశ్ అనే యువకుడు భోగాపురంలోని మహేశ్ అనే మెకానిక్ వద్ద బైక్ ట్రయల్ రన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు ఓ కారును ఢీకొట్టాడు. దీంతో జరిగిన మరమ్మతుల ఖర్చును మహేశ్ సోదరుడు చెల్లించగా, ఆ మొత్తాన్ని రాజేశ్ తిరిగి ఇవ్వడంలో ఆలస్యం చేశాడు. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి మహేశ్ తన స్నేహితులతో కలిసి రాజేశ్‌ను అడ్డుకుని బలవంతంగా మెకానిక్ షెడ్‌కు తీసుకెళ్లి రాత్రంతా నిర్బంధించినట్లు పోలీసులు తెలిపారు. అక్కడ అతడిని చితకబాది రూ.30 వేల ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం రాజేశ్ చొక్కా విప్పించి చేతులకు, మెడకు తాళ్లు బిగించి బైక్‌కు కట్టి భోగాపురం వీధుల్లో ఈడ్చుకెళ్లారు. ఈ దృశ్యాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ భోగాపురం చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం పోలీసులు ప్రధాన నిందితుడు మహేశ్‌తో పాటు మొత్తం ఐదుగురిని గంటల వ్యవధిలోనే అదుపులోకి తీసుకున్నారు. నిందితులపై హత్యాయత్నం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంతో పాటు ఇతర నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు. నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నిందితులను రిమాండ్‌కు తరలించేందుకు పోలీసులు ఏర్పాట్లు చేస్తుండగా, ఘటనపై తదుపరి విచారణ కొనసాగుతోంది.

# ఏపీలో 28 జడ్పీలు.. పునర్వ్యవస్థీకరణకు ఉత్తర్వులు

**13 నుంచి 28కి పెరిగిన జిల్లా పరిషత్‌ల సంఖ్య**

**28 జడ్పీల పరిధిలో 660 మండల పరిషత్‌లు**

**అదనంగా 15 సీఈఓ, 15 డిప్యూటీ సీఈఓ పోస్టుల ఏర్పాటు**

**సెప్టెంబరు 24 తర్వాత పునర్వ్యవస్థీకరణ అమలు**

**ప్రతి జిల్లాకు ఒక జడ్పీ చొప్పున ఏర్పాటు**

**అమరావతి, సెప్టెంబరు 6 (కొత్త స్వరం) :**

రాష్ట్రంలో జిల్లా ప్రజాపరిషత్‌ల (జడ్పీపీ) పునర్వ్యవస్థీకరణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రస్తుతం ఉన్న 13 జడ్పీల స్థానంలో కొత్తగా 28 జిల్లా పరిషత్‌లను ఏర్పాటు చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు రెండు వేర్వేరు జీవోలను విడుదల చేశాయి. కొత్తగా ఏర్పాటయ్యే 28 జడ్పీల పరిధిలో రాష్ట్రవ్యాప్తంగా 660 మండల ప్రజాపరిషత్‌లు (ఎంపీపీ) ఉంటాయి. వీటి కార్యకలాపాల నిర్వహణ కోసం ప్రభుత్వం అదనంగా 15 సీఈఓ, 15 డిప్యూటీ సీఈఓ పోస్టులను సృష్టించింది. మిగిలిన మినిస్టీరియల్, సహాయక సిబ్బందిని ప్రస్తుతం ఉన్నవారి నుంచే హేతుబద్ధీకరించి కొత్త జడ్పీలకు కేటాయించనున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న 13 జిల్లా పరిషత్‌ల పదవీకాలం ఈ నెల 24తో ముగియనుంది. ఆ తర్వాత కొత్త జిల్లాల భౌగోళిక స్వరూపానికి అనుగుణంగా పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ అమల్లోకి వస్తుంది. ప్రతి జిల్లాకు ఒక జడ్పీ చొప్పున పనిచేస్తుంది. భవిష్యత్తులో ఏదైనా మండల పరిషత్ పునర్వ్యవస్థీకరణకు గురైతే, అందుకు అనుగుణంగా జడ్పీ పరిధిలోనూ మార్పులు ఉంటాయని ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

# దర్శకుడి ప్రతిభపైనే తన నటన ఆధారమన్న టబు

**తాను పూర్తిగా 'డైరెక్టర్స్ యాక్టర్'నని స్పష్టం**

**సినిమా విజయం, నటన దర్శకుడి ప్రతిభపైనే ఆధారమని వెల్లడి**

**మంచి పాత్ర కంటే మంచి సినిమాకే తొలి ప్రాధాన్యం**

**'దృశ్యం 3'లో మీరా దేశ్‌ముఖ్‌గా మరోసారి టబు**

**అక్టోబరు 2న ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం**



**ముంబై, కొత్త స్వరం సినిమా న్యూస్**

దశాబ్దాలుగా తన అద్భుతమైన నటనతో ప్రేక్షకులను మెప్పిస్తున్న సీనియర్ నటి టబు, ఒక నటిగా తన విజయానికి దర్శకుడి పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. తాను పూర్తిగా 'డైరెక్టర్స్ యాక్టర్' అని, తన నటన దర్శకుడి ప్రతిభపైనే ఆధారపడి ఉంటుందని గతంలో ఓ మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలను మరోసారి గుర్తుచేశారు. సినిమా బాగుండాలన్నా, బాగోలేకపోయినా దానికి ప్రధాన కారణం దర్శకుడేనని టబు అభిప్రాయపడ్డారు. తన నటన, ముఖ్యంగా సినిమా ఫలితం దర్శకుడిపై ఆధారపడి ఉంటుందని, అందుకే మంచి దర్శకుడితో పనిచేయడం తనకు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. తనకు మొదటి ప్రాధాన్యత మంచి సినిమాకేనని, ఆ తర్వాతే పాత్ర గురించి ఆలోచిస్తానన్నారు. మంచి పాత్ర లభించినప్పటికీ దాని నుంచి అత్యుత్తమ నటనను రాబట్టుకోవాల్సింది దర్శకుడేనని, ఈ విషయంలో తాను పూర్తిగా దర్శకుడిపైనే ఆధారపడతానని వివరించారు. 1985లో దేవ్ ఆనంద్ 'హమ్ నౌజవాన్' చిత్రంతో టీనేజ్‌లోనే వెండితెరపై కనిపించిన టబు, 1991లో వెంకటేష్ హీరోగా వచ్చిన తెలుగు చిత్రం 'కూలీ నెం. 1'తో కథానాయికగా అరంగేట్రం చేశారు. 1994లో విడుదలైన బాలీవుడ్ చిత్రం 'విజయ్‌పథ్'తో తొలి భారీ విజయాన్ని అందుకున్నారు. ప్రస్తుతం 'దృశ్యం 3: ది కన్‌క్లూజన్' చిత్రంలో నటించేందుకు సిద్ధమవుతున్న ఆమె, మాజీ ఇన్‌స్పెక్టర్ జనరల్ మీరా దేశ్‌ముఖ్ పాత్రను మరోసారి పోషించనున్నారు. అజయ్ దేవ్‌గణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో ప్రకాశ్ రాజ్, జైదీప్ అహ్లావత్, ఇషితా దత్, శ్రియా శరణ్, రజత్ కపూర్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. అభిషేక్ పాఠక్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం 2026 అక్టోబరు 2న ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది.

# ఉప్పాడ తీర రక్షణకు ఐఐటీ మద్రాస్ బృందం





**తీర రక్షణ గోడ నిర్మాణానికి సర్వే పనులు ప్రారంభం**

**డిజైన్, డీపీఆర్ కోసం ఐఐటీ మద్రాస్ నిపుణుల రంగప్రవేశం**

**అత్యాధునిక సాంకేతికతతో తీర ప్రాంతంపై సమగ్ర అధ్యయనం**

**సముద్ర కోతకు గల కారణాలపై శాస్త్రీయ విశ్లేషణ**

**శాశ్వత పరిష్కారం దిశగా రూ.323 కోట్ల ప్రాజెక్టు**

**ఉప్పాడ, సెప్టెంబరు 6 (కొత్త స్వరం) :**

దశాబ్దాలుగా సముద్ర కోతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పిఠాపురం నియోజకవర్గంలోని ఉప్పాడ తీర ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం సాకారం దిశగా కీలక ముందడుగు పడింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేక చొరవతో తీర రక్షణ గోడ నిర్మాణానికి సంబంధించిన పనులు వేగవంతమయ్యాయి. ప్రాజెక్టు డిజైన్, సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) రూపకల్పన కోసం ఐఐటీ మద్రాస్‌కు చెందిన ఐదుగురు సభ్యుల నిపుణుల బృందం గత వారం రోజులుగా ఉప్పాడ తీరంలో క్షేత్రస్థాయి సర్వే నిర్వహిస్తోంది. అత్యాధునిక డ్రోన్లు, బీచ్ ప్రొఫైలింగ్, ట్రింబుల్ ఆర్980 జీఎన్ఎస్ఎస్ ఆర్‌టీకే వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ తీరం వెంబడి సమగ్ర అధ్యయనం చేస్తున్నారు. సముద్ర గర్భంలో, తీరం పొడవునా భౌగోళిక పరిస్థితులు, అలల తీవ్రత, సముద్ర ప్రవాహాల దిశ, సముద్ర కోతకు గల కారణాలను శాస్త్రీయంగా విశ్లేషిస్తున్నారు. సముద్రపు లోతును కొలిచే బాతిమెట్రిక్ సర్వేతో పాటు తీరంలోని ఇసుక, మట్టి నమూనాలను సేకరించి పరీక్షిస్తున్నారు. గత 40 ఏళ్లుగా సముద్ర కోత కారణంగా ఉప్పాడ తీరంలో వందల ఎకరాల భూమి, కొన్ని గ్రామాలు సముద్రంలో కలిసిపోయాయని, పలువురు మత్స్యకారులు, రైతులు నిర్వాసితులుగా మారారని పేర్కొన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు పవన్ కల్యాణ్ కేంద్ర ప్రభుత్వ సహకారంతో రూ.323 కోట్ల జాతీయ విపత్తు నిర్వహణ నిధిని సాధించినట్లు తెలిపారు. ప్రాజెక్టు పనులను పవన్ కల్యాణ్ స్వయంగా పర్యవేక్షిస్తూ, డిజైన్, డీపీఆర్ రూపకల్పనతో పాటు పర్యావరణ





అనుమతుల ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలో పిఠాపురం పర్యటన సందర్భంగా ఐఐటీ నిపుణులతో సమావేశమై పనుల పురోగతిని సమీక్షించనున్నారు. సర్వే పూర్తైన అనంతరం ఐఐటీ మద్రాస్ నివేదిక ఆధారంగా రక్షణ గోడ డిజైన్‌ను ఖరారు చేసి నిర్మాణ పనులు ప్రారంభించనున్నారు.

# తుమ్మల చెరువు రైతుల సాగునీటి కల





**మారెళ్లపాడు లెఫ్ట్ కెనాల్ ట్రయల్ రన్ విజయవంతం**

**ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక చొరవతో కీలక ముందడుగు**

**గోదావరి జలాలు తరలింపుతో రైతుల్లో ఆనందోత్సాహాలు**

**సాగునీటి కష్టాలు తీరనున్నాయని రైతుల ఆశాభావం**

**స్వీట్లు పంచుకుని సంతోషం వ్యక్తం చేసిన ఆయకట్టు రైతులు**

**అశ్వాపురం, సెప్టెంబర్ 6 (కొత్తస్వరం) :**

తుమ్మల చెరువు రైతుల చిరకాల సాగునీటి కల సాకారం దిశగా మరో కీలక ముందడుగు పడింది. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక చొరవ, కృషితో చేపట్టిన మారెళ్లపాడు లెఫ్ట్ కెనాల్ ట్రయల్ రన్ విజయవంతమైంది. దీంతో తుమ్మల చెరువు ఆయకట్టు రైతుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. గోదావరి జలాలను తుమ్మల చెరువుకు తరలించి రైతులకు సాగునీరు అందించాలన్నది ఈ ప్రాంత రైతుల ఏళ్ల తరబడి ఉన్న చిరకాల కోరిక. ఈ కోరికను నెరవేర్చేందుకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నిరంతరం కృషి చేస్తూ, అధికారులతో సమన్వయం చేస్తూ ముందుకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో ఆదివారం మారెళ్లపాడు లెఫ్ట్ కెనాల్‌కు ట్రయల్ రన్ నిర్వహించగా, అది విజయవంతం కావడంతో రైతుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రైతులు ఈ విజయాన్ని పండుగ వాతావరణంలో జరుపుకున్నారు. ట్రయల్ రన్ విజయవంతం కావడంతో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అధికారులు, సిబ్బందికి రైతులు స్వీట్లు పంచి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా సాగునీటి కోసం ఎదురుచూస్తున్న తమకు ఈ రోజు ఎంతో సంతోషకరమైన రోజని రైతులు పేర్కొన్నారు. "గోదావరి జలాలు మా పొలాలకు చేరి పచ్చని పంటలు పండితే అంతకంటే ఆనందం మరొకటి ఉండదు. మా చిరకాల కోరిక నెరవేరే దిశగా ట్రయల్ రన్ సక్సెస్ కావడం రైతులందరికీ పండుగ రోజు" అంటూ రైతులు ఆనందం వ్యక్తం చేశారు. మారెళ్లపాడు లెఫ్ట్ కెనాల్ ద్వారా గోదావరి జలాలు తుమ్మల చెరువుకు చేరడంతో ఆయకట్టు పరిధిలోని రైతులకు సాగునీటి కష్టాలు గణనీయంగా తగ్గనున్నాయి. సాగు విస్తీర్ణం పెరగడంతో పాటు పంటలకు భరోసా లభిస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రైతుల చిరకాల ఆకాంక్షకు తొలి ఫలితంగా మారెళ్లపాడు లెఫ్ట్ కెనాల్ ట్రయల్ రన్ సక్సెస్ కావడంతో తుమ్మల చెరువు రైతుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది.

# అసెంబ్లీకి రాని కేసీఆర్.. తక్షణమే రాజీనామా చేయాలి






**ప్రజా సమస్యలను ప్రస్తావించకుండా ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని విమర్శ**

**కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని డిమాండ్**

**మణుగూరులో భారీ ర్యాలీ, రాస్తారోకో నిర్వహణ**

**ప్రతిపక్ష నేత పదవి అలంకారప్రాయం కాదన్న పాయం**

**బాధ్యతలు నిర్వర్తించలేకపోతే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్**

**మణుగూరు, సెప్టెంబరు 6 (కొత్త స్వరం) :**

ప్రతిపక్ష నేతగా అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలను ప్రస్తావించకుండా ఫామ్‌హౌస్‌కే పరిమితమైన మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన పదవికి తక్షణమే రాజీనామా చేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రజల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని, ప్రజలు అప్పగించిన బాధ్యతను నిర్వర్తించలేని పరిస్థితిలో ప్రతిపక్ష నేత పదవిలో కొనసాగడం సమంజసం కాదన్నారు. కేసీఆర్ వైఖరిని నిరసిస్తూ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మణుగూరులో భారీ ర్యాలీ నిర్వహించారు. క్యాంప్ కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా తరలివచ్చి అనంతరం ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన పదవి ఫామ్‌హౌస్‌లో కూర్చోవడానికి కాదని, ప్రతిపక్ష నేతగా అసెంబ్లీకి హాజరై ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సభలో ప్రస్తావించి ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన బాధ్యత కేసీఆర్‌పై ఉందన్నారు. అసెంబ్లీకి రాకుండా ప్రజల గొంతుక ఎలా అవుతారని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై సభలో మాట్లాడకుండా బయట నుంచి రాజకీయ విమర్శలు చేయడం ఏ రకమైన ప్రజాస్వామ్యమని నిలదీశారు. ప్రతిపక్ష నేత పదవి అలంకారప్రాయం కాదని, ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నించి వారి సమస్యలను సభ దృష్టికి తీసుకెళ్లేందుకు రాజ్యాంగబద్ధంగా లభించిన బాధ్యత అని పేర్కొన్నారు. ఫామ్‌హౌస్ రాజకీయాలతో ప్రజల సమస్యలు పరిష్కారం కావని, ప్రజల మధ్యకు వచ్చి వారి కష్టాలను తెలుసుకుని వాటిని అసెంబ్లీలో ప్రస్తావించాలని సూచించారు. ప్రజలు ఓటు వేసింది ఫామ్‌హౌస్‌లో ఉండటానికి కాదని, అసెంబ్లీకి వచ్చి ప్రజల గొంతుకగా నిలబడటానికేనని అన్నారు. టీఆర్ఎస్ నాయకులు తమకు ప్రతిపక్ష పాఠాలు చెప్పాల్సిన అవసరం లేదని, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం అంటే అసెంబ్లీలో ఉండి ప్రజల సమస్యలపై ప్రశ్నించడం, ప్రభుత్వాన్ని నిలదీయడం అని స్పష్టం చేశారు. ప్రజలు ఇచ్చిన తీర్పును కేసీఆర్ గౌరవించి ఆత్మపరిశీలన చేసుకోవాలని, ప్రజల మధ్యకు వచ్చి పనిచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, ఉపసర్పంచులు, మండల అధ్యక్షులు, కార్యదర్శులు, టౌన్ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, మహిళా నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వారి పతనం చూస్తా: తనూశ్రీ దత్తా

**తనకు హాని చేసిన వారు కర్మఫలం అనుభవిస్తారన్న నటి**

**త్వరలోనే వారి పతనాన్ని కళ్లారా చూస్తానని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్**

**తన కెరీర్‌ను కొందరు ఉద్దేశపూర్వకంగా దెబ్బతీస్తున్నారని గతంలో ఆరోపణ**

**తనకు పని అవకాశాలు రాకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన**

**2018లో మీటూ ఉద్యమంతో వార్తల్లోకి వచ్చిన తనూశ్రీ**

**ముంబై, కొత్తస్వరం సినిమా న్యూస్**

బాలీవుడ్ నటి, మాజీ మిస్ ఇండియా యూనివర్స్ తనూశ్రీ దత్తా సోషల్ మీడియాలో మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. తన జీవితంలో కష్టాలకు, కెరీర్‌లో ఎదుగుదలకు అడ్డుపడిన వారికి తీవ్రమైన హెచ్చరికలు జారీ చేస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ పెట్టారు. కర్మ సిద్ధాంతాన్ని ప్రస్తావిస్తూ, తనకు అన్యాయం చేసిన వారు తప్పకుండా పర్యవసానాలు ఎదుర్కొంటారని, వారి పతనాన్ని తాను కళ్లారా చూస్తానని పేర్కొన్నారు. ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇన్‌స్టాగ్రామ్ పోస్టులో "నన్ను నా సహజ మార్గం నుంచి పక్కకు తప్పించి, బాధపెట్టిన వారికి చెబుతున్నా. నా వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితాలు మళ్లీ అద్భుతంగా పుంజుకుంటాయి. నా తప్పు లేకుండా నన్ను బాధించిన ప్రతి ఒక్కరి పతనాన్ని నేను చూస్తాను" అని తనూశ్రీ రాసుకొచ్చారు. "కర్మ చక్రాలు తిరుగుతున్నాయి. రాబోయే కాలం నాది. నాపై కుట్రలు పన్ని, నన్ను మానసికంగా హింసించి, నాపై నిఘా పెట్టి దాడి చేసిన ఆ దుర్మార్గులు భయంకరమైన శక్తుల చేతిలో చిక్కి శాశ్వతంగా వేధింపులకు గురవుతారు. వాళ్లు చేసిన పాపాలకు వాళ్లే పశ్చాత్తాపపడతారు. వాళ్ల జీవితాలు వాళ్ల కళ్ల ముందే నాశనమవుతాయి" అంటూ తీవ్ర పదజాలంతో హెచ్చరించారు. గత నెలలోనూ తనూశ్రీ తన కెరీర్‌ను కొందరు ఉద్దేశపూర్వకంగా దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. "శత్రు శిబిరానికి చెందిన కొందరు వ్యక్తులు" తనకు పని అవకాశాలు రాకుండా అడ్డుకుంటున్నారని, తనకు మంచి ప్రాజెక్టులు, బ్రాండ్ల నుంచి ఆఫర్లు వచ్చినా వాటిని తప్పుదారి పట్టిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. 2018లో బాలీవుడ్‌లో సంచలనం సృష్టించిన చమీమశీశ ఉద్యమంలో తనూశ్రీ దత్తా కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. 2008లో 'హార్న్ ఓకే ప్లీజ్' సినిమా చిత్రీకరణ సమయంలో సీనియర్ నటుడు నానా పటేకర్ తనతో అసభ్యంగా ప్రవర్తించారని ఆమె బహిరంగంగా ఆరోపణలు చేశారు. అప్పటి నుంచి ఇండస్ట్రీలో తనకు ఎదురవుతున్న ఇబ్బందుల గురించి ఆమె పలు సందర్భాల్లో గళం విప్పుతూనే ఉన్నారు.

Edited, Printed, Published by **KEDEM RAVI RAJU,** Printed at 3-151, DAMAGATLA NANDIKOTKURU, KURNOOL, ANDHRA PRADESH - 518432, **VSAR PUBLICATIONS,** 91/4-31-3-1B, BALAJINAGAR, KURNOOL, ANDHRA PRADESH - 518006, A.P., Editor : **KEDEM RAVI RAJU,** Cell No. 9912213364, Email:kothaswaram2024@gmail.com, **PRGI No. APTEL/2010/31893,** WebSite : www.kothaswaram.com